తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
గురువారం
12 జూన్ 2025
పేజీలు : 08



Follow :

# ప్రజా ప్రభుత్వంలోనే ప్రజల సమస్యలు పరిష్కారం

**గాంధీ భవన్‌లో మంత్రుల ముఖాముఖిలో మంత్రి కొండా సురేఖ**

**తమపై ఉన్న నమ్మకం వల్లే ఈ కార్యక్రమానికి విశేష స్పందన**



మెయిన్‌లో..

**హైదరాబాద్, జూన్ 11 (జనంసాక్షి) :**

ప్రజా ప్రభుత్వంలోనే ప్రజల సమస్యలు పరిష్కారం అవుతాయని తెలంగాణ రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. సోమవారం హైదరాబాద్ లోని గాంధీ భవన్ లో మంత్రుల ముఖాముఖి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి మంత్రి కొండా సురేఖ హాజరయ్యారు. సామాన్య ప్రజలు, కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున కార్యక్రమానికి హాజరై మంత్రి సురేఖకి పలు సమస్యలపై దరఖాస్తులు, ఫిర్యాదులు అందజేశారు. దాదాపు 110 సమస్యలు మంత్రి దృష్టికి వచ్చాయి. వాటిని ఆమె అక్కడికక్కడే పరిష్కరించారు. అనంతరం ఆమె మీడియా మాట్లాడుతూ... తమపై, తమ ప్రభుత్వంపై ఉన్న నమ్మకం వల్లే... ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తుందని మంత్రి సురేఖ ఉద్ఘాటించారు. ప్రధానంగా ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఫించన్లు, రాజీవ్ యువ వికాసం,

➤ లోపలి పేజీలో..

# బడిగంట మోగింది



## అసంపూర్తిగా యూనిఫాంల సరఫరా

### రెండు రోజుల తర్వాత పాఠశాలకు చేరే అవకాశం

- పంపిణీకి సిద్ధంగా ఉన్న పాఠ్యపుస్తకాలు నోట్ పుస్తకాలు
- ప్రైవేట్ పాఠశాలలో అడ్మిషన్ల జోరు
- ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్ల బేజారు
- జనరల్ హాస్టల్లో ప్రారంభం కానీ అడ్మిషన్లు



మెయిన్‌లో..

**వికారాబాద్ జిల్లా బ్యూరో జూన్ 11 (జనం సాక్షి):**

రాష్ట్ర ప్రభుత్వ షెడ్యూల్ ప్రకారం ఈ ఏడాది విద్యా సంవత్సరం ప్రారంభం కాబోతుంది. బడి గంట మోగగానే పాఠశాలలు విద్యార్థులతో నిండిపోయి కళకళలాడుతాయి. కానీ నోటు పుస్తకాలు పాఠ్యపుస్తకాలు మినహా ప్రభుత్వ పాఠశాలల్లో పూర్తిస్థాయిలో యూనిఫాంల సరఫరా జరగలేదు. పూర్తిస్థాయిలో యూనిఫాంల కోసం మరో రెండు మూడు రోజులు పట్టొచ్చు. ఇక ప్రైవేట్ పాఠశాలల్లో అడ్మిషన్ల జోరు అందుకుంది. ప్రభుత్వ పాఠశాలలు హాస్టల్లో అడ్మిషన్లు ప్రారంభం కావాల్సి ఉంది. అరకొర వసతులతో బడి గంట మోగుతుంది. వివరాల్లోకి వెళితే రాష్ట్ర ప్రభుత్వ షెడ్యూల్ ప్రకారం ఈ ఏడాది విద్య సంవత్సరం ప్రారంభం కాబోతోంది. వికారాబాద్ జిల్లాలోని అన్ని మండలాల్లో అన్ని ప్రభుత్వ పాఠశాలలు .ప్రైవేట్ పాఠశాలలు గురువారం అట్టహాసంగా ప్రారంభిస్తున్నారు. పాఠశాలల్లో పండగ వాతావరణం లో విద్యార్థులు సందడి చేస్తున్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు నోట్ పుస్తకాలు పాఠ్యపుస్తకాలు యూనిఫాముల సరఫరా జరిగింది.

# భవిష్యత్తు వివాహ ప్రణాళికకు దిశానిర్దేశం

**'బ్రాడ్ ఇన్‌సైట్స్' పేరుతో ప్యానల్ డిస్కషన్**



➤ లోపలి పేజీలో..

# బిజెఎంసిలో రూ.7.30 కోట్లతో అభివృద్ధి పనులు

**ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**



➤ మిగతా 2లో..

## త్రిపుర రిసార్ట్స్‌లో బర్త్‌డే పార్టీలో

# గంజాయి మత్తు

## మంగ్లీ మరో ముగ్గురిపై కేసు నమోదు

**పది మందికి టెస్ట్‌లు, ఒకరికి పాజిటివ్**



**చేవెళ్ల, జూన్ 11 (జనంసాక్షి) :**

తెలంగాణ ప్రముఖ ఫోక్ సింగర్ మంగ్లీతో మరో ముగ్గురి పై కేసు నమోదు అయింది. మంగ్లీ పుట్టిన రోజు వేడుకల్లో గంజాయి వాడకం జరిగినట్లు గుర్తించిన పోలీసులు ఆమెపై కేసు నమోదు చేశారు. చేవెళ్ల మండల పరిధిలోని ఈర్ల పల్లి శివారులో త్రిపుర రిసార్ట్‌లో మంగ్లీ పుట్టిన రోజు పార్టీ జరిగింది. ఈ పార్టీకి మంగ్లి కుటుంబ సభ్యులు చిత్ర పరిశ్రమకు చెందిన పలువురు సెలెబ్రిటీలు కూడా వెళ్లారు. దివి, కాసర్ల శ్యామ్, రచ్చ రవి, సింగర్

➤ లోపలి పేజీలో..



## త్రిపుర రిసార్ట్స్‌లో బర్త్‌డే పార్టీలో
# గంజాయి మత్తు

ఇంద్రావతి పార్టీలో పాల్గొన్నారని సమాచారం. మంగ్లీతో పాటు త్రిపుర రిసార్ట్ అసిస్టెంట్ మేనేజర్ శివరామకృష్ణ తో ఈవెంట్ మేనేజర్ దున్నే మేఘరాజ్, అతని దోస్త్ దామోదర్ రెడ్డి, కూడా పోలీసులు కేసు నమోదు చేసినట్లు చేవెళ్ల సీఐ భూపాల్ శ్రీధర్ తెలిపారు. ఈ దాడులు అర్ధరాత్రి దాటిన తర్వాత సైబరాబాద్ పోలీసులు చేశారు. మొత్తం మీ పార్టీలో 48 మంది ఉండగా పోలీసులు మాత్రం 22 మంది ఉన్నట్లు చెబుతున్నారు. పోలీసులు రిలీజ్ చేసిన వీడియోలు మాత్రం ఎంతమంది ఉన్నారనేది తెలుస్తుంది. నిర్వాకుల పైన సౌండ్ పొల్యూషన్, ఈవెంట్ పర్మిషన్ లేకపోవడం తో కేసు నమోదు చేయగా, మద్యం కు అనుమతి లేకపోవడంతో ఎక్సైజ్ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు 4 నిండు మద్యం వాటిలో, ఆరు ఖాళీ బాటిల్లు స్వాధీనం చేసుకున్నారు. వీరందరి పైన ఎన్ డీపీఎస్ యాక్ట్ తో పాటు ఎక్సైజ్ ఎక్ట్ ప్రకారం కేసులు చేశారు. పది మంది కి ఇంస్టెంట్ యూరిన్ టెస్ట్ చేయగా ఒకరికి మాత్రమే గంజాయి సేవించినట్లు గుర్తించారు.

**పోలీస్ లపై మంగ్లీ చిందులు**

అర్ధరాత్రి సోదాలు చేస్తున్న పోలీసులపై మంగ్లీ చిందులు తొక్కారు. వీడియో తీస్తున్న పోలీసులపై మంగ్లీ వారిపై దురుసుగా ప్రవర్తించింది. మంగ్లీ పై పోలీసులు సీరియస్ కావడం తో నోరు మూసుకుంది. పోలీస్ విధులకు ఆటంకం కలిగించిన మంగ్లీ పై మరో కేసు నమోదు చేసే అవకాశం ఉందన్నారు.

## మోడీ 11 సంవత్సరాల విజయవంతమైన
# పాలన ప్రజల్లోకి తీసుకువెళ్లాలి



**రాజేంద్రనగర్,జూన్ 11(జనం సాక్షి) :** మణికొండ మున్సిపాలిటీ లోని భాజపా కార్యాలయం లో మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ 11 సంవత్సరాల పాలనలో శక్తివంతమైన దేశంగా ఎంతో అభివృద్ధి చెందుతుందని, ప్రధానమంత్రి పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లవలసి ందిగా. అలాగే ఆపరేషన్ సింధూర్. సర్జికల్ స్ట్రైక్, నోట్ల రద్దు ఆర్టికల్ 370. త్రిబుల్ తలాక్ రద్దు రామా జన్మభూమి నిర్మాణం, నోట్ల రద్దు ఇలాంటి ఎన్నో సాహసోపేతమైన నిర్ణయాలతో దేశం ను ప్రపంచ దేశాల నాలుగవ స్థానంకు ఎగబాకిందని ఆయన అన్నారు.అలాగే జూన్ 21న యోగా డే సందర్భంగా ప్రతి ఒక్కరూ యోగాను దినచర్యగా చేసుకోవాలని, జూన్ 23 నా బలిదాన్ దివాస్ కార్యక్రమం జూన్ 25న 1975లో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించినటువంటి ఎమర్జెన్సీ పాలన ప్రజలలోకి తీసుకు వెళ్లాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి. అంజన్ కుమార్ గౌడ్, మణికొండ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ కె.నరేందర్ రెడ్డి, భారాస అధ్యక్షులు బి. రవి కాంత్ రెడ్డి మాజీ కౌన్సిలర్ శ్రీకాంత్ స్వామి, కో ఆప్షన్ నెంబర్ జె. సిద్ధప్ప, జిల్లా కౌన్సిల్ మెంబర్ చిలుకూరి బీరప్ప, మాజీ కో ఆప్షన్ నెంబర్ జొన్నాడ లక్ష్మి, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ ఇందిరా, అధ్యక్షురాలు అనిత దేవి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వంలోనే ప్రజల సమస్యలు పరిష్కారం

రెవెన్యూ, తదితర సమస్యలపై ప్రజలు దరఖాస్తులు వచ్చినట్టు చెప్పారు. దరఖాస్తులకు స్వీకరించినప్పుడు మంత్రి సురేఖ ప్రజలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. వరంగల్, సిద్దిపేట, సంగారెడ్డి, హైదరాబాద్ అధికారులతో పాటు ఇతర పోలీసు అధికారులకు వెంటనే ఫోన్ చేసి వాటిని పరిష్కరించాలని మంత్రి ఆదేశాలు జారీ చేశారు. మొత్తం 110 దరఖాస్తులను మంత్రి ప్రజల నుంచి స్వీకరించగా, అందులో దాదాపు అన్ని సమస్యలు మంత్రి పరిష్కరిం చారు. ప్రజా ప్రభుత్వం ప్రజల కోసమే ఉన్నదని మంత్రి సురేఖ వ్యాఖ్యానించారు. సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ నేతృత్వంలో ప్రజా ప్రభుత్వం... ప్రజల ఆకాంక్షల మేరకు నడుచుకుంటుందన్నారు. రాష్ట్ర ప్రజలిచ్చిన ఈ అవకాశాన్ని తాము సద్వినియోగం చేసుకుంటున్నామని చెప్పుకొచ్చారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ అందరి సమస్యలు పరిష్కరిస్తూ ముందుకు పోతున్నారని... తాము గత పాలకుల్లా నిరంకుశంతో ఉండబోమని చెప్పారు. తమ ప్రభుత్వం ప్రజాస్వామ్యయుతంగా వ్యవరిస్తుందని, మహాత్మా జ్యోతిబాపూలే భవన్ తో పాటు జిల్లాల్లో ప్రజా వాణి ద్వారా ప్రజల వినతిపత్రాలను స్వీకరించి వారి సమస్య లను పరిష్కరిస్తున్నామన్నారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ప్రజలు, కార్యకర్తల నుంచి వినతులు స్వీకరించిట్టు చెప్పారు.

# బిజెఎంసిలో రూ.7.30 కోట్లతో అభివృద్ధి పనులు

### ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**రాజేంద్రనగర్,జూన్11(జనం సాక్షి) :** నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నామని, ప్రతీ కార్పొరేషన్, మున్సిపాలిటీ లోనూ, డివిజన్ లో అవసరమైన అభివృద్ధి పనులు యుద్ధ ప్రాతిపదికన చేపడుతున్నామని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. బుధవారం ఆయన బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రూ.7 కోట్ల 30 లక్షల తో వార్డులైన 2,3,5,6,7,13 14 వార్డ్ లలోని హిమగిరి నగర్ పెద్దమ్మ టెంపుల్, కపిల్ నగర్, ఎల్ఎన్ఎస్ కాలనీ, పిఎన్టి కాలనీ నర్సారెడ్డి కాలనీ పద్మశ్రీ హిల్స్ లలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు రోడ్డు వెడ్డింగ్ పనులకు ఆయన శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని, రాజేంద్రనగర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ వంతమైన, అగ్రగామి నియోజకవర్గం గా తీర్చిదిద్దుతానని అన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ,సీసీ రోడ్ల నిర్మాణంతో పాటు మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తామని, సీసీ రోడ్లతో పాటు అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ జి. శరత్ చంద్ర, మాజీ మేయర్ మహేంద ర్ గౌడ్ మాజీ డిప్యూటీ మేయర్ పి. రాజేందర్ రెడ్డి, అధ్యక్షుడు కృష్ణారెడ్డి, మాజీ కౌన్సిలర్లు శ్రీనాథ్ రెడ్డి, పద్మావతి పాపయ్య యాదవ్, సాగర్ గౌడ్ అస్లాంబిన్ అబ్దుల్లా, మాజీ నాయకులు సయ్యద్ కాజా, సుమన్ గౌడ్, మలాకి రత్నం పాల్గొన్నారు.

# పీహెచ్డీ సీట్లు పెంచాలి

### ఓయూ విద్యార్థి సంఘాల డిమాండ్ : రిజిస్ట్రార్‌కు వినతి పత్రం

**హైదరాబాద్ :** పీహెచ్డీ సీట్లు పెంచాలని, యూనివర్సిటి అనుబంధంగా ఉన్న కళాశాలలో ప్రొఫెసర్స్ గైడ్ షిప్ అవకాశం ఇవ్వాలని అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రొఫెసర్స్ కు రిటైర్మెంట్ 65 సంవత్సరాల వరకు అవకాశం కల్పించిన నేపథ్యంలో అవకాశం ఉన్న ప్రతి ప్రొఫెసర్ కి గైడ్ షిప్ ఇవ్వాలని కోరుతూ ఓయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్. నరేష్ రెడ్డి గారికి విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. నేషనల్ ఇంటిగ్రేషన్ కోట ద్వారా కూడా ప్రతి డిపార్ట్మెంట్ కు ఐదు సీట్లు ఇవ్వాలని కోరడం జరిగింది. కాకతీయవిశ్వవిద్యాలయంలో పీహెచ్డీ అడ్మిషన్స్ లలో విద్యార్థులకు సీట్లు పెంచుకొనే నిర్ణయాలు చేసిందని అన్నారు. విద్యార్థులకు పీహెచ్డీ అడ్మిషన్ నోటిఫికేషన్ రెగ్యులర్ గా లేకపోవడం ప్రొపెసర్స్ తక్కువగా ఉండటంతో రీసెర్చ్ కు విద్యార్థులు దూరం అవుతున్నారని



అన్నారు. కాబట్టి ప్రొపెసర్స్ గైడ్ షిప్ అవకాశం కల్పించి సీట్లు పెంచాలని డిమాండ్ చేశారు. విద్యార్థి సంఘల వినతి మేరకు రిజిస్టర్ స్టాండింగ్ కమిటీలో మాట్లాడి విద్యార్థులకు న్యాయం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ నాయకులు ఆర్ ఎల్ మూర్తి, ఎస్ఎఫ్ఐ ఓయూ సెక్రెటరీ అజయ్, ఏఐఎస్ఎఫ్ నాయకులు ఉదయ్ కుమార్, ఎస్ఎఫ్ఐ ఓయూ కార్యదర్శి అజయ్, నాయకులు కృష్ణ, మధు ప్రశాంత్, సుమన్, దేవరప్ప, వివిధ విద్యార్థులు పాల్గొన్నారు.

## వర్షాలు సంవృద్దిగా కురవాలి...పంంటలు పండాలి.

### బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు రమేశ్ కుమార్.

**తాండూరు జూన్ 11(జనంసాక్షి) :** ఏరువాక పౌర్ణమి సహజంగా కర్షకుల పండుగ. భూదేవిని నమ్ముకొని పంటలు పండించే రైతులు వర్ష ఋతువు ఆరంభంలో తొలకరి చినుకు కోసం ప్రార్థిస్తూ వర్షాలు సమృద్ధిగా కురవాలని, పంటలు బాగా పండి దేశం



సుభిక్షంగా ఉండాలని కోరుకుంటూ ఏరువాక పౌర్ణమి రోజును వేడుకగా జరుపుకుంటారు. బుధవారం తాండూర్ పట్టణం మల్ రెడ్డి పల్లి లో రైతు లతో కలిసి ఏరువాక సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు రమేశ్ కుమార్ పార్టీ నాయకుల తో కలిసి ఎడ్ల బండిపై ఊరేగింపుగా వెళ్ళారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీత అంటే నాగలి అనే అర్థం ఉందన్నారు. నాగలి యజ్ఞం అంటే వ్యవసాయ యజ్ఞం ఆరంభించే రోజు అని తెలిపారు. ఏరువాక అంటే.. ఎద్దుల్ని కట్టి భూమిని దున్నడం ప్రారంభించడం అని అర్థం అన్నారు. వ్యవసాయ దారులు భూమిని దున్ని పంట నాట్లను వేస్తారు. ఏరువాక పౌర్ణమి వేడుక అనాదిగా వస్తోందన్నారు. రైతులకుఏరువాక పౌర్ణమి శు భాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజేపి నాయకులు, ప్రజలు తదితరులు ఉన్నారు.

## ఎం ఎన్ జే ఆసుపత్రి ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత వైద్య పరీక్షలు

**చేవెళ్ల,జూన్ 11 (జనంసాక్షి) :** భగవాన్ శ్రీ సత్య సాయి బాబా శతజయంతి వేడుకలలో భాగంగా 100 క్యాన్సర్ డిటెక్షన్ క్యాంపులు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించాలని సంకల్పంతో బుధవారం చేవెళ్ల పట్టణంలో నిర్వహించినది 50వ క్యాంపు శ్రీ సత్యసాయి సేవా సంస్థలు, తెలంగాణ మహిళా విభాగం వారి ఆధ్వర్యంలో క్యాన్సర్ డిటెక్షన్ ప్రోగ్రాం వారి సహాయ సహకారాలతో జరిగింది. శ్రీ సత్యసాయి సేవా సంస్థలు, తెలంగాణ మహిళా విభాగం వారి ఆధ్వర్యంలో క్యాన్సర్ డిటెక్షన్ ప్రోగ్రాం ఎం.ఎన్.జే హాస్పిటల్ వారి సహాయ సహకారాలతో 50 వది జరిగింది. ఈ వైద్య శిబిరంలో మహిళలకు ముఖ్యంగా మూడు రకాల పరీక్షలు నిర్వహించారు. నోటి పరీక్ష నోటిలో దీర్ఘకాలంగా మానకుండా ఉండే పుండ్లు వాటి పరీక్షలు, రొమ్ము పరీక్షలు, స్త్రీలకు సంబంధించిన గైనిక్ పరీక్షలు నిర్వహించారు. ఈ మూడు రకాల పరీక్షలు వచ్చిన పేషెంట్స్ కి ఉచితంగా మందులు అందజేశారు. ఉచిత వైద్య శిబిరంలో సుమారు 150 మంది మహిళలు టెస్టులు చేయించుకున్నారు.

ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి సేవా సంస్థలు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పి వెంకట్రావు, మరియు శ్రీ సత్యసాయి సేవా సంస్థలు తెలంగాణ రాష్ట్ర సేవాదళ్ కోఆర్డినేటర్, ట్రైబల్ కోఆర్డినేటర్, మెడికల్ కోఆర్డినేటర్ తో పాటు రాష్ట్ర మహిళా ఇన్చార్జ్ గీతా పావనితో పాటుగా ఈ కార్యక్రమం రంగారెడ్డి జిల్లా శ్రీ సత్యసాయి సేవా సంస్థల అధ్యక్షుడు పి యాదగిరి అధ్యక్షతనలో జగిగింది. ఈ కార్యక్రమంలో ఏమ్ఎన్జే ఆసుపత్రి ఈ క్యాంపు ఇన్చార్జి, డాక్టర్లు, సిబ్బంది, చేవెళ్ల సమితికి సంబంధించి కన్వీనర్ రామా గౌడ్, గోపాలచార్యులు మాజీ కన్వీనర్లు శ్రీ పి మధుసూదన్, శ్రీ డి ప్రభాకర్, పెంటారెడ్డి, భాస్కర్, మాధవరెడ్డి, శంకర్, సూర్యప్రకాష్ రెడ్డి, విజయ్ కుమార్, వెంకటేశ్వర్లు, విట్టలయ్య, నర్సింలు, బుచ్చి రాములు, డి.ఎస్.పి మాణిక్య రెడ్డి ,చేగూరి మాణిక్య రెడ్డి మరియు సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు.

## భవిష్యత్తు వివాహ ప్రణాళికకు దిశానిర్దేశం

### 'బ్రూడ్ ఇన్‌సైట్స్' పేరుతో ప్యానల్ డిస్కషన్

**హైదరాబాద్, జూన్ 11 (జనంసాక్షి) :** 'వివాహం' జీవితంలో ఒక మరపురాని ఘట్టం. ఈ వేడుకను అంగరంగ వైభవం గా చేసుకునేందుకు తహతహలాడుతూ ఉంటారు. ఒకప్పుడు ఉన్న దాంట్లో సర్దుకు పోయేవారు. ఇప్పుడు ట్రెండ్ మారింది. ప్రతి ఒక్కరూ వివాహాన్ని ఉన్నంతలో ఘన ంగా చేసుకుంటున్నారు. దీంతో వెడ్డింగ్ ప్లానర్స్ అవసరం ఏర్పడింది. బ్రూడ్ ఇన్‌సైట్స్ పేరుతో నిర్వహించిన ఈ ఈవెం ట్ వివాహ రంగంలో వస్తున్న మార్పులపై చర్చించిం ది. వివిధ రంగాలలో అనుభవం ఉన్న నిపుణులతో కూడిన ప్రత్యేకమైన ప్యానల్ డిస్కషన్ జరిగింది. ఈ చర్చలో నలబైకి పైగా అగ్రశ్రేణి వివాహ వెడ్డింగ్ ప్లానర్స్ పాల్గొన్నారు. ఈ చర్చలో కస్టమర్ల ఆలోచనలు, ఆలోచనలలో వస్తున్న మార్పు లు, అనేకమంది కలిసి పని చేయాల్సిన అవసరం, వ్యూహాత్మక సలహాలు, బడ్జెట్ నిర్వహణ, సరఫరాదారుల మీద నమ్మకం పెంచుకోవడం, ప్రత్యేక నిపుణుల ప్రాము ఖ్యత పెరగడం తదితర అంశాలపై చర్చించారు.

## ఘనంగా ఏరువాక పౌర్ణమి వేడుకలు



**శంకర్‌పల్లి జూన్ 11(జనంసాక్షి):** శంకర్‌పల్లి మండలంలోని మహాలింగాపురం మరియు అనుబంధ గ్రామమైన బయన్నగూడలో బుధవారం ఏరువాక పౌర్ణమి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. వర్షాకాలం ప్రారంభానికి ముందు వచ్చే పౌర్ణమి రోజు రైతులు పొలాల్లో వ్యవసాయ పనులు ప్రారంభించకంటే ముందు తమ వద్ద గల పశువులకు పూజలు చేసి రంగురంగుల తాళ్లతో ఎంతో అందంగా అలంకరి ంచి ఊరేగింపు నిర్వహిస్తారు. ఎడ్ల బండ్లను కూడా అందంగా సున్నము జాజుతో అలంకరిస్తారు. ఎద్దులను చెరువులు వాగులలో మరియు బోర్ల వద్ద బావుల వద్ద స్నానం చేయించి రంగులు వేస్తారు. రంగురంగుల తాళ్లను ఎడ్లకు కట్టి పండగ రోజు సాయంత్రం గ్రామాల లోని ప్రధాన వీధుల గుండా ఊరేగించి దేవాలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. బయన్న గూడ గ్రామంలో వేలంపాటలో 4200/-రూపాయలకు వేలం పాడి ఏనుగు వెంకట్ రెడ్డి మొదటి నెంబర్లో ఉండి ముందుకు సాగారు.

## గుర్రపు డెక్క తొలగించాలి

- బారాస రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్



**నాచారం జూన్ 11 (జనంసాక్షి):** నాచారం పటేల్ కుంట చెరువులో పేరుకుపోయిన గుర్రపు డెక్క తొలగి ంచాలని జిహెచ్ఎంసి అడిషనల్ కమిషనర్ ఫర్ హెల్త్ పంకజని కలిసి వినతి పత్రం అంద జేసిన బారాస రాష్ట్ర నాయకులు సాయిజన్ శేఖర్. ఈ సందర్భంగా నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ చెరువులోకి మురుగు నీరు రాకుండా సుమారు కోటి ఎనభై లక్షల రూపాయల వ్యయంతో మురు గునీటి డైవర్షన్ లైను ఏర్పాటు చేయడం జరిగింది. ఆ పనులు దాదాపుగా పూర్తయ్యాయి. ఈ పనులు పూర్తయితే చెరువు లోని నీళ్లు పూర్తిగా ఖాళీ చేయించి గుర్రపు డెక్క పూడిక తొలగిం చాలని కోరడమైనది. చెరువులో నెలకొన్న గుర్రపు డెక్కకు సంబంధించిన ఫోటోలు, వీడియోలు కమిషనర్‌కి చూపించడం జరిగింది. తొందరలోనే గుర్రపు డెక్క తొలగించేందుకు చర్యలు చేపడతా కమిషనర్ హామీ ఇవ్వడం జరిగింది.

## వీరన్నపేట్ రైతుల చిరకాల కల నీరవేరింది

- అన్నారెడ్డి చెరువు నుంచి సక్య తండా వరకు మట్టి రోడ్డు మంజూరు



**జిల్లేడ్ చౌదరిగుడా (జనంసాక్షి):** మండల పరిధి విరన్నపేట్ గ్రామ అన్నారెడ్డి చెరువు కట్ట నుంచి సక్య తండా వరకు మట్టిరోడ్డు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చాలివేంద్రపల్లి రాజు ప్రారంభించారు.ఎమ్మెల్యే శంకరయ్య ఆదేశాలమేరకుఈరోడ్డు మంజూరు చేశామని పేర్కొన్నారు.ఈరోడ్డు మంజూరు కావడంతో ఇక్కడి రైతులు ఆనందము వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో ఈ రోడ్డు కోసం మాజీ ఎమ్మెల్యేను ఏనో సార్లు మొరపెట్టుకున్నా ఫలితం దక్కలేదని ఇక్కడి రైతులు పేర్కొన్నారు.అధ్యక్షుడు రాజు మాట్లాడుతూ. విర న్నపేట్ గ్రామ రైతులు వర్షాలు పడితే ఈరోడ్డునా నడవటం చాలా ఇబంధిగా ఉందని మా దృష్టికి తీసుకువచ్చారు వచ్చిన వెంబడే జెడ్పీ నిధుల ద్వారా ఈ మట్టి రోడ్డుకు నిధులు మంజూరు చేశామని రాజు తెలిపారు. ఈకార్యక్ర మంలో మాజీ ఎం.పి.పి.తనయుడు ఆంజనేయులు. మాజీ సర్పంచ్ తనయుడు సలీమ్. ఈడిగియాదగిరి. యూత్ కాంగ్రెస్ అద్యక్షుడు కుమారు. గ్రామా యూత్ కాంగ్రెస్ అద్యక్షుడు గ్రామ అధ్యక్షుడు దోడికడి నర్సింలు.నక్కయాదయ్య.

# మాభూమి మా పేరా చేయించండి

- కబ్జాలో ఉన్నప్పటికీ రికార్డులో ఎక్కకపోవడం విచారకరం
- తాతల ఆస్తులు వారసులకే చెందే విధంగా చర్యలు తీసుకోండి
- బాధితులు రెవెన్యూ సదస్సులో ఫిర్యాదు



**మోమిన్ పేట జూన్ 11 (జనంసాక్షి):** మాభూమి మా పేర చేయించాలని, కబ్జాలో మేమే ఉన్నప్పటికీ రికార్డులో లేకపోవడం విచారకరమని, తాతల నాటి ఆస్తులు వారసులకే చెందే విధంగా చర్యలు తీసుకోవాలని మోమిన్ పెట్ మండలంలోని దుర్గం చెరువు గ్రామానికి చెందిన పట్లోళ్ల బసప్ప, రాజు, పట్లోళ్ల హనుమంతు లు గురువారం ప్లకాడు లతొ నిరసన తెలుపుతుండగా రెవెన్యూ సదస్సుకు వచ్చిన తహసిల్దార్ రవీందర్ కల్పించుకొని మీ సమస్య ఏమిటో రాతపూర్వకంగా తమకు సమాచారాన్ని ఇవ్వాలని చెప్పడంతో వారు శాంతించారు. ఈ సందర్భంగా పట్లోళ్ల బసప్ప వారి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ దుర్గం చెరువు గ్రామంలో ఉన్న 216 సర్వే నంబర్లో 2.20 గుంటలు, 208 సర్వే నంబర్‌లో 1.10 గుంటల భూమిని మా పేరా చేయించాలని తహసిల్దారును కోరారు. వారసత్వంగా మా తాతగారైన కోటప్ప పేరు మీద ఉన్న భూమి మా నాన్న అయినా పట్లోళ్ల రాజప్ప పేరు మీదికి రాకుండానే చన్ బసప్ప పేరు మీదికి ఎలా వచ్చిందో వివరించాలని వారు డిమాండ్ చేశారు మేము చాలా రోజుల నుండి కబ్జాలో ఉన్నామని మాభూమి మా పేరు మీద వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని తాసిల్దారును వేడుకున్నారు దీనితో తహసిల్దార్ కల్పించుకొని రాతపూర్వకంగా రాసి ఇచ్చినట్లయితే రెవిన్యూ సిబ్బంది ద్వారా పంచనామ నిర్వహించి మీకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు రెవెన్యూ సదస్సులో భూ సమస్యలు ఉన్న దరఖాస్తులు 36 వచ్చాయని తాసిల్దార్ రవీందర్ తెలిపారు ఈ రెవెన్యూ సదస్సులో డిప్యూటీ తహసిల్దార్ సురేష్ కుమార్ రెవిన్యూ ఇన్స్పెక్టర్ గోవర్ధన్ గౌడ్ సరిత మహేష్ గౌడ్ రాజు సునీత అలవేలు పంచాయతీ కార్యదర్శి అనిత వివిధ పార్టీల నాయకులు సత్యనారాయణ గౌడ్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కృష్ణ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కెసారం వార్డులో మల్కాపూర్ ఓటర్లను కలపొద్దని ఎమ్మెల్యేను కోరిన గ్రామస్తులు



**చేవెళ్ల,జూన్ 11 (జనంసాక్షి):** కేసారం గ్రామ ప్రజలకు చేవెళ్లతో 70ఏళ్లుగా అనుబంధం ఉందని, మల్కాపూర్ వార్డు ఓట్లు తమ కేసారం వార్డులో కలపొద్దని కేసారం గ్రామ మాజీ సర్పంచ్ కాసుల రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో గ్రామస్తులంతా జాయింట్ డైరెక్టర్ మున్సిపల్ అడ్మిస్టేషన్, మున్సిపల్ ప్రత్యేకాధికారి శ్రీధర్, మున్సిపల్ కమిషనర్ పూర్ణ చందర్ లకు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ...చేవెళ్లకు కేసారం గ్రామం ఎన్నో ఏళ్లుగా అనుబంధ గ్రామంగా ఉందని, 2018లో కేసారం గ్రామం ప్రత్యేక గ్రామపంచాయతీగా ఏర్పడిందన్నారు. 5ఏళ్లు గ్రామపంచాయతీగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసుకున్నామని, ప్రస్తుతం కొత్తగా ఏర్పడిన చేవెళ్ల మున్సిపాలిటీలో కేసారం గ్రామం విలీనమైందన్నారు. వార్డుల విభజనలో కేసారం గ్రామంలో 889 ఓట్లు ఉన్నాయని, 600 ఓట్లు మల్కాపూర్ వార్డు నుంచి తమ వార్డులో కలపొద్దని వేడుకున్నారు. కేసారం వార్డుకు తక్కువ పడే ఓట్లను చేవెళ్ల వార్డుల నుంచి తీసుకోవాలని, మల్కాపూర్ ఓట్లు తమకు వద్దని తెలిపారు. తమ గ్రామ ప్రజలకు ఎన్నో ఏళ్లుగా చేవెళ్లకు అనుబంధం ఉందని, పనిబాట వాళ్లు, ఇతర పనులు చేవెళ్ల నుంచి చేసుకుంటామని, తమను చేవెళ్ల వార్డులోనే విలీనం చేయాలని వేడుకున్నారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో కాసుల సుధాకర్ గౌడ్, వెంకటేష్ గౌడ్, ఆశోక్ గౌడ్, రాజుగౌడ్, రవీందర్ గౌడ్, పెంటయ్య, కల్లెంలా శ్రీకాంత్, నరేందర్ గౌడ్, మహేందర్, శ్రీనివాస్ గౌడ్, రాజశేఖర్‌రెడ్డి, గోపాల్రెడ్డి ఉన్నారు.

## రాయల్ ఎంక్లేవ్‌లో సిసి రోడ్లకు శంకుస్థాపన

- రూ.49.5 లక్షలతో అభివృద్ధి పనులు ప్రారంభం



**అల్వాల్, జూన్ 11 (జనంసాక్షి):** మచ్చ బొల్లారం డివిజన్ రాయల్ ఎంక్లేవ్ రోడ్లు నెం.6, 2లో సిసి రోడ్ల నిర్మాణానికి బుధవారం శంకుస్థాపన జరిగింది. రూ.49.5 లక్షలతో చేపట్టిన ఈ పనులకు కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ భూమిపూజ చేశారు. కాలనీలో 90 శాతానికి పైగా ఆకుపెన్సీ ఉండటం, డ్రైనేజ్ పనులు పూర్తవటంతో రహదారి నిర్మాణం అవసరమైందని. ఈ పనుల మంజూరుకు కాలనీలోని మహిళలు అధికంగా కృషి చేశారు. కార్యక్రమంలో కాలనీవాసులు సురేందర్, శ్రీనివాస్ రెడ్డి, నరసింహారెడ్డి, చంద్రశేఖర్ రావు, నాగిరెడ్డి, రాజు, అశోక్, రామలింగం, చైతన్య, స్వప్న, వీణ, శిర్షా, భారతి, అనిత, గీత, మంజుల, అరుణ, పద్మ, మల్లేశ్వరి, శ్రీలత, శ్రీలక్ష్మి, ప్రవల్లిక, సునీత, శ్రీదేవి, అనుష, నందు, మౌనిక, శ్వేత, సంధ్య, కిరణ్, విజయ, సుశీల, మనోజ్, సాయికుమార్, వినోద్ డివిజన్-133కు చెందిన కాంగ్రెస్ నేతలు సురేందర్ రెడ్డి, నవీన్, లడ్డూ, కొండల్ రెడ్డి, స్వామి, విష్ణు, సుందీప్, ఆనంద్, రమేష్, వెంకటేశ్ గౌడ్, రాము, సెల్వరాజ్, ప్రభాకర్ ఎస్.ఎస్, కరుణాకర్, నర్సింగ్, దేవ పాల్గొన్నారు.

### ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును

## పంపిణీ చేసిన కార్పొరేటర్



**కుత్బుల్లాపూర్ జూన్ 11 (జనంసాక్షి):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని పంచశీల కాలనీ కి చెందిన మధు స్మితకు ఆరోగ్యం బాగాలేదు అని స్థానికుల ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం ద్వారా ఒక లక్ష 40 వేల రూపాయల ను మంజూరు చేయించారు. ఈ మేరకు బుధవారం చింతల్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో రంగారెడ్డి నగర్ డివిజన్ కార్పొరేటర్ విజయ శేఖర్ గౌడ్ చేతుల మీదుగా బాధిత కుటుంబ సభ్యులకు ఎల్ఓసి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా విజయ్ శేఖర్ గౌడ్ మాట్లాడుతూ సీఎంరిలీఫ్ ఫండ్ పథకము అర్హులైన పేదలకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. అర్హులైన ఒక్కరు సీఎం సహాయనిధి పథకాన్ని ఉపయో గించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పాల్గొన్నారు.

# ప్రజల నమ్మకమే మా బలం - అభివృద్ధే మా ధ్యేయం

- ప్రతినిత్యం అభివృద్ధి దిశగా కొనసాగుతాం
- కొప్పుల నర్సింహ్మా రెడ్డి

**హయత్ నగర్, జూన్ 11 (జనంసాక్షి):** మన్సూరాబాద్ డివిజన్ హయత్ నగర్ లోని పవనగిరి కాలనీ, సిఎస్ఆర్ కాలనీ నుండి బిఎంఎస్ యాదవ్ కాలనీ వరకు సుమారు రూ: 26.20 లక్షల వ్యయంతో నూతన సీ.సీ రోడ్డు పనులను వివిధ కాలనీ సంక్షేమ సభ్యుల తో కలిసి జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాదాపు సంవత్సర కాలం నుండి టెండర్ అయ్యాక పెండింగ్ లో ఉన్న పనులు ఒక్కొక్కటిగా ప్రారంభించుకుంటున్నామని సిఎస్ఆర్ కాలనీ నుండి బిఎంఎస్ యాదవ్ కాలనీ, లక్ష్మీ నగర్ కాలనీ, గాయత్రి నగర్ కాలనీ, వీరన్న గుట్టకు కాలనీ కి సులభంగా వెళ్లే మార్గంగా ఉండే సి.సి రోడ్డును తొందర లోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తున్నామని వారు తెలియజేశారు. అధికారులకు సరైన లెవెల్స్ పాటించి రోడ్డు నిర్మించాలని, సరైన నాణ్యత ప్రమాణాలు



పాటించి రోడ్డును నిర్మించాలని గుత్తేందారులుకు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయిల్ గౌడ్, హరినాథ్, హరిప్రసాద్, కృష్ణ గౌడ్, గుట్ట రాజేందర్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, సంజీవరెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, నరసింహుడు, నరేష్, భాస్కర్ యాదవ్, ఎర్ర శ్రీను, యాదగిరి, శ్రీనివాసరెడ్డి, శ్రీకాంత్ యాదవ్, శేఖర్ యాదవ్ కాలనీ వాసులు బిజెపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## పరిశ్రమలో అజాగ్రత్త వల్ల వ్యక్తి మృతి

**షాబాద్, జూన్ 11 (జనంసాక్షి):** మండల పరిధిలోని చందన వెల్లి పారిశ్రామిక వాడలో అజాగ్రత్తగా లిఫ్ట్ క్రేన్ వాహనం నడపటంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన షాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. షాబాద్ ఇన్స్పెక్టర్ కాంతా రెడ్డి తెలిపిన సమాచారం మేరకు చందన వెల్లి పారిశ్రామిక వాడలో గల కుందన్ టెక్స్టో టాక్స్ పరిశ్రమలో ఉత్తరపదేశ్ రాష్ట్రానికి చెందిన ప్రమోద్ కుమార్(35) విధి నిర్వహణలో ఉండగా వాష్ రూమ్ కు వెళ్లే క్రమంలో అటుగా కంటైనర్ లిఫ్ట్ చేసే క్రేన్ వాహనం ప్రమాదవశాత్తు ప్రమోద్ కుమార్ పై నుంచి వెళ్లగా అతని కాలు విరగడంతో హుటా హుటిగా శంషాబాద్ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్న సమయంలో మృతి చెందినాడు అని, నిర్లక్ష్యంగా లిఫ్ట్ క్రేన్ వాహనాన్ని నడిపిన కమలేష్ పై చట్టరీత్యా తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ మృతిని బంధువు సతీష్ (19) ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నామని తెలిపి పోస్టుమాస్టర్ నిమిత్తం ఉస్మానియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్ట తెలిపిన పోలీసులు.

## అమ్మ మాట.. అంగన్వాడి బాట




**కుత్బుల్లాపూర్ జూన్ 11 (జనంసాక్షి):** చిన్నారులను లాలించి చదువులు చెప్పే ఒడి అంగన్వాడి బడి అని సమగ్ర శిశు అభివృద్ధి సంస్థ(ఐసీడీఎ స్)రంగారెడ్డినగర్ సెక్టార్ సూపర్వైజర్ జె.జ్యోతి అన్నారు."అమ్మ మాట అంగన్వాడి బాట" కార్యక్రమంలో భాగంగా బుధవారం రంగారెడ్డినగర్ సెక్టార్ పరిధిలో అంగన్వాడీ టీచర్లు, ఆయాలతో గిరినగర్, గుడెన్ మెట్,రంగారెడ్డినగర్, చెన్నారెడ్డినగర్,నందానగర్, గాంధీనగర్,వెంకట్రామిరెడ్డి నగర్ ప్రాంతాల్లో ని పురవీధులలో 'బడిబాట'ర్యాలీ నిర్వహించారు. అంగన్వాడి కేంద్రంలో ఇద్దరు పిల్లల ,తల్లులతో సమావేశాలు ఏర్పాటు చేసి ప్రీ స్కూల్ మెటీరియల్ వాటి ప్రాముఖ్యత వివరిస్తూ అంగన్వాడి బడుల్లో చేర్పించాలని సూచించారు. ఇంటింటికి తిరుగుతూ అంగన్వాడి కేంద్రాల విశిష్టత ను వివరించారు.గర్భిణీలు, బాలింతలు,కిషోరబాలలు క్రమం తప్పకుండా అంగన్వాడి కేంద్రం నుండి అందజేస్తున్న పౌష్టికాహారం క్రమం తప్పకుండా తీసుకోవాలని అప్పుడే సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆయా కేంద్రాల అంగన్వాడీ టీచర్లు,ఏ.ఎన్. ఎం.లు,ఆయాలు, చిన్నారుల తల్లులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పౌర్ణమి సేవా కార్యక్రమంగా అల్పాహారం పంపిణీ




**అల్వాల్, జూన్ 11 (జనంసాక్షి):** లైన్స్ క్లబ్ ఆఫ్ మేడ్చల్ ఆధ్వర్యంలో బుధవారం ఏరువాక పౌర్ణమి సందర్భంగా బాటసారులకు అల్పాహారం పంపిణీ చేశారు. అల్వాల్‌లోని విజయ గణపతి దేవాలయం ప్రాంగణంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ప్రతి పౌర్ణమి రోజు అల్పాహారం పంపిణీ చేయడం లక్ష్యంగా తీసుకుంటున్నామని క్లబ్ సభ్యులు తెలిపారు. ఈ అవకాశాన్ని బాటసారులు సద్వినియోగం చేసుకోవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో లయన్ బాలసుధన్, శ్రీధర్ రెడ్డి, నాజ్, సిమర్జిత్‌సింగ్, శ్రీనివాస్‌రెడ్డి, సురేందర్ రెడ్డి, డింపుల్ పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



**అల్వాల్, జూన్ 11 (జనంసాక్షి):** అల్వాల్ తహసిల్దార్ కార్యాలయంలో బుధవారం కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అనివార్య కారణాల వల్ల హాజరుకాలేకపోవడంతో, తహసిల్దార్ రాములు చేతుల మీదుగా 90 చెక్కులు లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల ద్వారా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు సహాయం అందుతుందని పేర్కొన్నారు. అర్హులైన సకాలంలో దరఖాస్తు చేసి పథకాల లబ్ధి కోరారు. కార్యక్రమంలో తహసిల్దార్ కార్యాలయ సిబ్బందితో పాటు సురేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి



**కాప్రా,జూన్ 11 (జనంసాక్షి):** వన్ డే వన్ వార్డు కార్యక్రమంలో భాగంగా డాక్టర్ ఏఎస్ రావు నగర్ డివిజన్ లోని టీఎస్ఐఐసి కాలనీలో దోమల నిర్మూలన తోపాటు శానిటేషన్ కార్మికుల ఆధ్వర్యంలో ఈనెల 25వ తేదీ వరకు నిర్వహించే కార్యక్రమాలను విజయవంతం చేయాలని కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి బుధవారం జెండా ఊపి ప్రారంభించిన కార్యక్రమాన్ని ఉద్దేశించి అన్నారు.టీఎస్ఐఐసి కాలనీలో దోమల నివారణ కార్యాచరణ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ఎంటమాలజీ, శానిటేషన్ విభాగాల కార్మికులకు పలు సూచనలు చేసారు.గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో దోమల నిర్మూలన,పరిశుద్ధ కార్యక్రమాలు మరింత సమర్ధవంతంగా నిర్వహించేందుకు ఈ నూతన కార్యాచరణ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. కార్యక్రమంలో భాగంగా టీఎస్ఐఐసీ కాలనీ లోని పలు ఇండ్లలో నీటి నిల్వలను పరిశీలించి సేకరించిన లార్వా పై స్థానిక ప్రజలకు అవగాహన కల్పించారు.లార్వా ద్వారా అభివృద్ధి చెందే దోమ వల్ల డెంగ్యూ, మలేరియా వ్యాపిస్తాయని,వాటి నివారణకు తీసుకోవలసిన చర్యలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎంటమాలజీ సర్కిల్ ఏఈ డి.రమేష్, శానిటేషన్ ఎస్ఎస్ సుదర్శన్, సానిటేషన్ ఎస్ఎఫ్ఏ లు, ఎంటమాలజీ సూపర్ వైజర్ నరేందర్ రెడ్డి,ఎంటమాలజీ ఇన్ సెట్ కలెక్టర్ లు,శానిటేషన్ కార్మికులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన బస్సు పాస్ చార్జీలు వెంటనే తగ్గించాలి

- బిఆర్ఎస్ యాచారం మండలం నాయకులు మూడెడ్ల గోవర్ధన్ రెడ్డి



**యాచారం, జూన్ 11 (జనంసాక్షి):** బస్‌పాస్ చార్జీలను 20శాతం పెంచుతూ తెలంగాణ ఆర్టీసీ తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే ఉపసం హరించి బస్సు పాస్ చార్జీలన్ని యధావి ధిగా కొనసాగించాలని బిఆర్ ఎస్ యాచారం మండల నాయకులు మూడేళ్ల గోవర్ధన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ బస్సు చార్జీలను 20 శాతం పెం చుతూ పేద మధ్య తరగతి ప్రజల పైన ఆర్థిక భారం మోపుతోందని అన్నారు . దీనివల న హైదరాబాదు నగర పరిధిలో ఒక్కొక్కరికి నెలకు 200 నుండి 300 రూపాయలు ఆర్థిక భారం పడుతుందని అన్నారు. దీనితో ప్రజలు ప్రజా రవాణాకు దూరమ య్యే పరిస్థితి ఏర్పడుతోందని అన్నారు . స్కూల్ విద్యార్థుల పైన పడుతు ందని అన్నారు దీనితో .ఎన్నికలలో రాజకీయ లబ్ధి కోసం మహాలక్ష్మి ఉచిత బస్సు సౌకర్యం అరకొర బస్సులతో ఏర్పాటుచేసి ఆ భారాన్ని ఇప్పుడు బస్సు పాసుల పైన సమకూర్చు దారుణమని అన్నారు .కావున అసంబంధంగా పెంచిన బస్సుపాసు చార్జీలను ఉపసంహరించాలని డిమాండ్ చేశారు.

## హీరో నానీతో ఐటీసీ ఆశీర్వాద్ మసాలా క్యాంపైన్

**ఖైరతాబాద్ , జూన్ 11 (జనంసాక్షి) :** ఆంధ్రప్రదేశ్, తెలంగాణాల్లో ఐటీసీ ఆశీర్వాద్ మసాలాలకు బ్రాండ్ అంబాసిడర్ గా నేచురల్ స్టార్ నాని ఎంపి కైన తరువాత, బ్రాండ్ ఇప్పుడు ఆధునిక టెక్నాల జీ, సినిమాటిక్ మాయా జాలం, వినియోగదారులు పాల్గొనడాన్ని ఇంతకు ముందు ఎన్నడూ లేని విధంగా ఒక చోట చేర్చే ఆకర్షణీ యమైన డిజిటల్ అనుభవాన్ని అందిస్తోం దని తెలిపారు. ఇప్పుడు లైవ్‌లో ఉన్న ఇంటరాక్టివ్ కాంపైన్, రోజూ వారీ సూపర్ స్టార్, గృహిణిని తమ సొంత బ్లాక్ బస్టర్ క్షణంలో నానీ యొక్క తోటి స్టార్ గా మార్చడం ద్వారా వారిని సంబరం చేయడానికి రూపొందించ బడిందన్నారు. ఈ వినూత్నమైన డిజిటల్ విస్తరణ కాంపైన్, 'దమ్ము మీదే, స్టార్ మీరే' పై ఇతివృత్తం రూపొందించ బడిందన్నారు. బ్రాండ్ ఇప్పుడు తమ వినియోగ దారులపై దృష్టి కేంద్రీకరించిం దన్నారు. యాక్షన్ వంటి ప్రసిద్ధి చెందిన శైలుల ద్వారా అనుగుణమైన మూవీ పోస్టర్లను వినియోగ దారులు తయారు చేయవచ్చని, సినిమా స్టైల్ మాయాజాలాన్ని ప్రతి కుటుంబంలోకి తీసుకురావచ్చన్నారు.

## నాయి బ్రాహ్మణుల సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తా

- మదన్ నాయి



**కుత్బుల్లాపూర్ జూన్ 11 (జనంసాక్షి):** నాయి బ్రాహ్మణుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని సంఘం నాయకులు మదన్ నాయి అన్నారు. బుధవారం పంబీ శ్రీనివాస్ నాయి ఆధ్వర్యంలో తమ సమ స్యలను పరిష్కరించాలని కోరుతూ మదన్ నాయికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు మదన్ నాయిని సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నాయి బ్రాహ్మణుల సమస్యల పరిష్కారం కోసం తాను కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నాయి బ్రాహ్మణుల అభివృద్ధి కోసం ప్రత్యేక జీవో రావడానికి తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో రఘునాయి, మహేందర్ నాయి, పాల్గొన్నారు.




కాళేశ్వరం కమీషన్ ముందు హాజరైయ్యేందుకు బీఆర్కే భవన్కు వస్తున్న సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ కు సంఘీభావం తెలిపేందుకు బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ నుంచి పెద్దఎత్తున పార్టీ శ్రేణులు తరలివెళ్లాయి. పార్టీ అధ్యక్షులు మంద సంజీవరెడ్డి నేతృత్వంలో ప్రధాన కార్యదర్శి మీసాల కృష్ణ, సీనియర్ నేతలు కొత్త చక్రపాణి గౌడ్, కాటపల్లి రామచంద్రారెడ్డి, కొత్త రవిగౌడ్, బందారం శ్రీధర్ గౌడ్, చిన్నింగల కుమార్. ఉప్పరి విజయ్‌లతో పాటు అనేకమంది నాయకులు. కార్యకర్తలు వెళ్లారు.

## తెలంగాణ రాష్ట్రంలో రైతుల వండుగ

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొంవల్లి అనంతరెడ్డి



**మొయినాబాద్ జూన్11 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్రంలో ఏరువాక పౌర్ణమి అంటే రైతులు భూమి తల్లిని నమ్ముకొని వంటలు వేసే పౌర్ణమి అని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొంవల్లి అనంతరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా బుధవారం ఏరువాక పౌర్ణమి వురస్కరించుకోని వలు గ్రామాల్లోని వ్యవసాయ వంటలలో రైతులను ఆయన సందర్శించి సన్మానించారు. ఆయన మాట్లాడుతూ ఆనవాయితీగా వస్తున్న ఏరువాక వండుగ అని అన్నారు. రైతులు శ్రమించి కష్టపడి పోలంలో వని చేసే వారిని ఏరువాక పౌర్ణమిగా గుర్తించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప సమితి మండల గురుస్వామి రాంచందర్, విశ్వకర్మ మండల సీనియర్ నాయకుడు రవీందర్చారి, పాల్గొన్నారు.

## స్నేహితురాలి కుటుంబానికి స్నేహితుల అండ

- జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1992 -1993 బ్యాచ్ షాబాద్
- స్నేహితురాలికి ఆర్థిక సహాయం అందజేసిన క్లాస్ మేట్స్



**షాబాద్, జూన్ 11 (జనంసాక్షి):** షాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (1992-1993) సంవత్సరంలో తమతో కలిసి చదువుకున్న సహచరిని శారద భర్త యాదగిరి గత కొద్ది రోజులుగా అనారోగ్య సమస్యతో బాధపడుతున్నాడు అని విషయం తెలుసుకున్న చిన్ననాటి క్లాస్మేట్స్ వైద్య ఖర్చుల నిమిత్తం అందరూ కలిసి సహాయం చేద్దామని నిర్ణయించుకొని 1,50,000 రూపాయలను బుధవారం వారు చదివిన పాఠశాల ఆవరణలో స్నేహితురాలు శారదా యాదగిరి దంపతులకు తోటి మిత్రులతో కలిసి అందించారు. ఈ కార్యక్రమంలో కొండా విజయ్ కుమార్, గుర్రం విజయ్ భాస్కర్, బర్క మల్లేష్ మాట్లాడుతూ... తమతో 33 సంవత్సరాల క్రిందట కలిసి చదువుకున్న మిత్రులందరం కలిసిమెలిసి ఉంటామని కష్ట సమయంలో ఒకరికొకరం సహకరించుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో తోటి స్నేహితులు ఒగు ్రరాజు, విష్ణుమూర్తి, కటికం శివకుమార్, అవేజ్, మున్నూరు శ్రీనివాస్, రవీందర్, బెల్జ రాము, రామస్వామి, శ్రీధర్ రెడ్డి, హైమావతి పాల్గొన్నారు.

## నేడు పాఠశాలల ప్రారంభానికి శుభ్రం చేసుకుంటున్న ఉపాధ్యాయులు



**మొయినాబాద్ జూన్ 11 (జనంసాక్షి):** మండల, మున్సిపల్ వరిధిలోని ఆయా జిల్లా వరిషత్ ప్రాథమిక పాఠశాలల్లో ఉపాధ్యాయులు వారి వారి పాఠశాలలను అన్ని విధాలుగా ప్రారంభోత్సవానికి సిద్ధం చేసుకున్నారు. పాఠశాలల వునప్రారంభం గురువారం ఉండడంతో మొదటి రోజు బుధవారం రోజు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కలిసి పాఠశాలలను శుభ్రం చేయించారు. నీటితో కడిగించారు. పాఠశాలల ముందు పిచ్చి మొక్కలను తొలగించే కార్యక్రమాలను ఉపాధ్యాయులతో పాటు సిబ్బందితో నిర్వహించారు. దీంతో ఆయా పాఠశాలల్లో శ్రమదాన కార్యక్రమం కనబడింది. నేడుగురువారం పాఠశాలలు వునప్రారంభం ఉండడంతో అన్ని సిద్ధం చేసుకుంటున్నామని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పేర్కొన్నారు.

# వీరన్నపేట్ రెవెన్యూ సదస్సును తనిఖీ చేసిన ఆర్డిఓ సరిత

- తాసిల్దార్ ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలి ఆర్డీవో సరిత






**జిల్లేడు చౌదరిగూడ జూన్ 11(జనంసాక్షి):** రెవెన్యూ సదస్సులో పెట్టిన దరఖాస్తులు వెంటనే సరి చేయాలని ఆర్డీవో సరిత దాసిల్దార్ కు చెప్పారు. మండల పరిధిలో బుధవారం నాడు వీరన్న పేట గ్రామ రెవెన్యూ సదస్సు అధికారులు నిర్వహించారు. ఈ సదస్సును ఆర్డిఓ సరిత తనిఖీ చేశారు. ఇందులో ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వారి సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరిస్తుందని తెలిపారు. వీరన్న పేట రెవెన్యూ సదస్సులో మొత్తం దరఖాస్తు ఫారాలు 50.కాగా అధికారులు రిసీవ్ చేసుకున్న దరఖాస్తులు 10 ఇందులో రెండు. ముటేషన్ రెండు. సర్వే నెంబర్ మిస్సింగ్ రెండు. సాదా బై నామ. రెండు పాసుబుక్ పేరు కరప్షన్. ఒకటి భూ సర్వే. పెండింగ్ కొటేషన్. దరఖాస్తులు వచ్చాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి మండల అధ్యక్షుడు చలివేంద్ర పల్లి రాజు. ఆంజనేయులు జూనియర్ అసిస్టెంట్ వసంత. రాజు. ప్రవీణ్. వెంకటేష్. కంప్యూటర్ ఆపరేటర్ చెన్నయ్య యాదగిరిగౌడ్.కావాలి యాదగిరి. రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## గుర్ల తిరుమలేష్ గౌడ్ నేతృత్వంలో కెసిఆర్‌కు మద్దతుగా వేలాదిమంది తరలింపు

**శేరిలింగంపల్లి, జూన్ 11 (జనంసాక్షి) :** కాలేశ్వరం ప్రాజెక్టు విషయంలో పీసీ ఘోష్ కమిషన్ ముందు తన అభిప్రాయం వివరించడానికి వస్తున్న తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ కి సంఘీభావంగా బుధవారం ట్యాంక్ బండ్ వద్ద గల బూర్గుల రామకృష్ణారావు భవన్ కు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గుర్ల తిరుమలేష్ గౌడ్, మిద్దెల మల్లారెడ్డి నేతృత్వంలో శేర్లింగంపల్లి నియోజకవర్గం నుండి వేల సంఖ్యలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు తరలి వెళ్లాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో నాయకులు గుర్ల తిరుమలేష్ గౌడ్ మాట్లాడుతూ 14 సంవత్సరాలు ఉద్యమం చేసి సాధించిన తెలంగాణ రాష్ట్రాన్ని కేవలం తొమ్మిదిన్నర సంవత్సరాలు పరిపాలించే అభివృద్ధిలో దేశంలోనే తెలంగాణ ను నెంబర్ వన్ గా నిలబెట్టిన మహా నాయకుడు కెసిఆర్ అని, అలాంటి మహోన్నత వ్యక్తిని లక్ష కోట్లు అవినీతి జరిగిందని లేనిపోని సొల్లు మాటలు చెప్పి బట్ట కాల్చి మీదవేస్తూ దోషిగా పేర్కొంటూ విచారణకు పిలవడం చాలా దారుణం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి ఎన్ని కుట్రలు చేసినా కెసిఆర్ కు ప్రజల స్వచ్ఛంద మద్దతు లభిస్తుందని, ప్రజాభిమానం ఉన్న గొప్ప నాయకుడు ఆయనేనని, ఎవరు ఎన్ని కుట్రలు పన్నినా సాధించేది ఏమీ ఉండదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీకి పరిపాలించడం చేతకాక కెసిఆర్ రాజకీయంగా పూర్వ వైభవం దిశగా సాగుతున్నారని కడుపు మండి అడ్డగోలు ఆరోపణలకు దిగడం దిక్కుమాలిన చర్యగా ఆయన అభివర్ణించారు. బిఆర్ఎస్ పార్టీ బలపడి మళ్ళీ అధికారం లోకీ వస్తుందని భయపడి ఇలాంటి కుటిల రాజకీయ నీతిని అనుసరిస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ భావించినంత



గా రాష్ట్ర ప్రజలు అవాయకులు కారని, వాస్తవాలను గమనిస్తూ భవిష్యత్తులో రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి తిరుగులేని మెజార్టీని కట్టబెట్టి పరుమారు రాష్ట్ర ముఖ్యమంత్రిగా కేసిఆర్ కు ఆశీర్వాదాన్ని అందించనున్నారని తిరుమలేష్ గౌడ్ జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో రమేష్ గౌడ్, బాబాయ్, శంకర్ నాయక్, సతీష్, రాజుముదిరాజ్, అవినాష్ రెడ్డి, శ్రీనివాస్, జకీర్ పాల్గొన్నారు

## రైతులు అవగాహన పెంచుకోవాలి

- తెలంగాణ రాష్ట్ర రాజేంద్రనగర్ ప్రొఫెసర్ జయశంకర్ యూనివర్సిటీ శాస్త్రవేత్త
- డాక్టర్ శ్రీ మహాదేవప్ప ముర్తుజాగూడలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు



**మొయినాబాద్ జూన్ 11 (జనంసాక్షి):** రైతులు వండించే వంటలపై అవగాహన పెంచుకుంటే ఆర్థికలాభాలు ఎంతో బాగుంటాయని తెలంగాణ రాష్ట్ర రాజేంద్ర నగర్ ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ శ్రీ మహాదేవవృ అన్నారు. బుధవారం మున్సివల్ వరిధిలోని ముర్తుజా గూడ గ్రామంలో రైతు ముంగిట్లో వ్యవసాయ శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన మహాదేవప్ప మాట్లాడుతూ రైతులు అధికారుల సూచనలు పాటించినప్పుడే అధిక లాభాలు పొందుతారన్నారు. వంటల ఉత్పత్తిలో రైతులు చేసుకుంటున్న పనుల్లో అవగాహన ఎంతో ముఖ్యమని సలహాలు పాటిస్తే మంచి లాభాలు ఆర్జిస్తారని ఆయన అన్నారు. భూసార పరీక్షలు మట్టి సేకరణ విధానం, నెలలోని పోషకాలు వంటి మార్పులను చేసుకున్నప్పుడే మార్కెట్లో విత్తనాలు నాణ్యంగా ఉన్నప్పుడే తమకు ఎలాంటి నష్టం వాటిల్లదని సూచించారు. ప్రస్తుత సీజన్లో రైతులు మంచి ఆర్థిక లాభాలు పొందాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అనురాధారెడ్డి, మాజీ సర్పంచ్ కృష్ణయాదవ్, గ్రామ పంచాయతీ కోఆప్షన్ మెంబర్ రాంచంద్రారెడ్డి, నాయకులు రైతులు పాల్గొన్నారు.

## గోవదకు పాల్పడుతున్న వారి పైన కఠిన చర్యలు తీసుకోవాలి

- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు రమేశ్ కుమార్




**తాండూరు జూన్ 11(జనంసాక్షి):** గోవదకు పాల్పడుతున్న వారి పైన కఠిన చర్యలు తీసుకోవాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు రమేశ కుమార్ పేర్కొన్నారు. గత రెండు రోజుల క్రితం రాత్రి సుమారుగా 10:30 గంటలకి హైదరాబాద్ రోడ్డు మార్గంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం సమీపంలో తెలియని కొంతమంది దుండగులు గోమాత తలనర్కి పారవేయడం జరిగింది. ఈ విషయాన్ని భారతీయ జనతా పార్టీ నాయకులు హైదరాబాద్ రోడ్డు మార్గంగా వికారాబాద్ వెళుతున్న సందర్భంలో గమనించి వెంబడే పోలీసులకు సమాచారాన్ని ఫోన్ ద్వారా అందించారు. ఒకవైపు గోవధ నిషేధ చట్టం అమల్లో ఉన్నప్పటికీ హిందువుల ఆరాధ్య దైవమైన గోమాతని నరికి ఆ దేవాలయ సమీపంలో రోడ్డుపైన పారవేయడం చాలా దుర్మార్గమైన చర్యగా భావిస్తూ ఇట్టి దుస్సంఘటనకు పాల్పడిన వ్యక్తులను వెంబడే గుర్తించి వారిపై చట్టపర మైన చర్యలు తీసుకుని కఠినంగా శిక్షించాలని భారతీయ జనతా పార్టీ తరపున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజేపి నాయకులు ఉన్నారు.